త్వరలో పెండింగ్ బకాయిలు విడుదల :ఎమ్మెల్యే కోళ్ల లలిత

విశాలాంధ్ర -లక్కవరపుకోట/వేపాడ త్వరలో పెండింగ్ బకాయిలు విడుదలచేస్తామని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో 2014-19 మధ్యకాలంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టిన గుత్తేదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ, గోకులాలు, ప్రహరీ గోడలు, శ్మశాన వాటిక నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారులకు నియోజకవర్గ మొత్తం మీద సుమారుగా నాలుగు కోట్ల రూపాయలు పై చిలుక మేరా గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిన కారణంగా గుత్తేదారులు నష్టపోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిధులు విడుదల చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రామకృష్ణ, కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, గుత్తేదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు తారు రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో బిల్లల వలస నుండి ఇప్పలవలస వరకు, గాదెల మర్రివలస నుండి రాజుల రామచంద్రపురం-శ్యామయ్యవలస నుండి ఎం.పాలెం-చినపూతికవలస నుండి శాతం వలస వరకు ఎంజీ ఆర్‌ఈజీఎస్. పథకంలో భాగంగా పలు తారురోడ్ల నిర్మాణానికి తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా శత శాతం అమలవరుస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. పింఛను 4వేలకు పెంచి ఒకటవ తేదీన వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు తమ ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని అన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఎంతమంది విద్యార్థులు ఆ ఇంట్లో చదువుకుంటే అంత మందికి పాఠశాల ప్రారంభంలోనే తల్లికి వందనం డబ్బులు వేశారని అన్నారు. అదేవిధంగా మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా గ్యాస్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు డబ్బులు వారి అకౌంట్లో వేయడం జరుగుతుందని అన్నారు. నిన్నటి నుండి స్త్రీ శక్తి పథకంలో భాగంగా స్త్రీలకు ఫ్రీ బస్సు సర్వీస్ పథకం ఇవ్వడం జరిగింది. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయినప్పటికీ, గత పాలకులు చేసిన తప్పిదాలను సవరించుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్ని పథకాలు అమలు చేసిన తర్వాతే వచ్చే ఎన్నికల్లోకి వెళ్తామని సభా ముఖంగా తెలియజేశారు. ఇటు సంక్షేమం అటు అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి పథం వైపు రాష్ట్రం దూసుకుపోతుందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో ఎటు పాలు పోనీ ప్రతిపక్షం గాని ప్రతిపక్షం నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని, వాస్తవాలు మాట్లాడాలని వైయస్సార్ పార్టీని ఉద్దేశించి అన్నారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును వివరిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట్ల మోతిలాల్ నాయుడు, బైరిపురం ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్ (చందు) మాజీ ఎంపిటిసి తిరుమల రాజు సుబ్బరాజు పంచాయతీరాజ్ ఏఈ హరికృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి సర్దార్ గౌతు లచ్చన్న

- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- ఘనంగా జయంతోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం: స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న భావితరాలకు స్ఫూర్తి అని, రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. ఆయన బడుగు బలహీన వర్గాలకు దిక్సూచి లాంటివారని పేర్కొన్నారు. సర్దార్ జయంతోత్సవం కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. సేవలను గుర్తించబట్టే, ప్రభుత్వం ఆయన పేరును తోటపల్లి ప్రాజెక్టుకు పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు ముందుగా లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి తరానికి సర్దార్ గౌతు లచ్చన్న లాంటి మహనీయుల జీవిత చరిత్రలు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా రాజీ పడకుండా జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడి అందరికీ మార్గదర్శకులుగా నిలిచారని చెప్పారు. 1978లోనే చట్టసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారని, పిఏసి చైర్మన్‌గా, మంత్రిగా, ప్రజా నాయకుడిగా విశేష సేవలను అందించారని తెలిపారు. జిల్లాలో గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా మని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, గౌతు లచ్చన్న గొప్ప సామాజిక కార్యకర్త అని పేర్కొన్నారు. ఆయన గొప్పతనం భావితరాలకు తెలియజేసేందుకు జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అణగారిన వర్గాలకోసం ఆయన చేసిన సేవలను ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. అణగదొక్కబడిన బాధితుల పక్షాన అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. ఆయన సమాజానికి చేసిన చేశారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ, గౌతు లచ్చన్న ఉద్యమాలకు నిప్పుకణిక అని పేర్కొన్నారు. జీవితమంతా ఉద్యమాలతో సాగిందని, ఏన్నోసార్లు జైలుకు వెళ్లివచ్చారని చెప్పారు. అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. తూర్పుకాపు చైర్‌పర్సన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల్లోనే సర్దార్ గౌతు లచ్చన్నకు ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. కల్లుగీత వృత్తి పరిరక్షణ కోసం కూడా ఆయన కృషి చేశారని చెప్పారు. ముఖ్యంగా నాటి తరానికి విద్యనందించడంలో సర్దార్ చేసిన కృషి ఆదర్శనీయమని అన్నారు. ముందుగా జిల్లా బిసి సంక్షేమాధికారిణి జ్యోతిశ్రీ మాట్లాడుతూ, గౌతు లచ్చన్న జీవిత చరిత్రను వివరించారు. గౌడ, ఉప కులాల జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఆదినారాయణ, రజక సంఘం రాష్ట్ర నాయకురాలు ఇ.విజయలక్ష్మి మాట్లాడుతూ, లచ్చన్న గొప్పదనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, విజయనగరం మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, డిఈఓ. మాణిక్యంనాయుడు, ఎబిసిడబ్ల్యూఓలు, వసతి గృహ సంక్షేమాధికారులు, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

9

ఆశావర్కర్లకు తీపి కబురు అందించిన కూటమి

ఎమ్మెల్యే బేబీనాయన ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ ఆశావర్కర్లు

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లకు సంబంధించి సుదీర్ఘకాలంగా ఉన్న పలు అంశాలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అందుకుగాను, బొబ్బిలి నియోజకవర్గ ఆశావర్కర్లు రాజా ప్యాలస్లో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వాటిలో ప్రధానంగా ప్రస్తుతం రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు ఉండగా, దానిని 62 సంవత్సరాలకు పెంచారు (దీనివలన సుమారు 42,000 మంది ఆశా వర్కర్లు, వచ్చే రెండు సంవత్సరాలు అదనంగా పనిచేసే అవకాశం లభిస్తుందని, ఆశావర్కర్లు పదవీ విరమణ చేసేనాటికి, గరిష్టంగా ఒక లక్ష ఏభై వేల రూపాయలు వరకు గ్రాట్యుటీ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందని .ఆశావర్కర్లకు 6నెలల పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయా లని ఉత్తరువులు జారీ చేసిందని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, ఆశావర్కర్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆర్థిక భారంతో కూడినది అయినా ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

నేటి దేశ పరిస్థితిలు భావితరాలకు తెలియజేయాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో సిపిఐ జిల్లా కార్యదర్శి రమణ

విశాలాంధ్ర-విజయనగరం: దేశంలో ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితి పరిస్థితిలను, రాజకీయ దోరణులను భావితరాలకు అర్థం అయ్యేలా తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మిరమణ సూచించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయం అమర్ భవన్‌పై 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం విద్యార్థులను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతోమంది త్యాగదనులు తమ ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్ర్యం తెచ్చారని, దీనిని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందన్నారు. కార్పోరేట్ రంగాలకు దాసోహం అవ్వకుండా నిజాయితీ కలిగిన పాలన చేస్తే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. భవిష్యత్ తరాలను శాసించేది యువతే అని వారికి పూర్తి స్థాయిలో దేశ పరిస్థితిపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రతీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున నాటి త్యాగ దనులను గుర్తుకు చేసుకుంటున్నామని, వారి ఆశయాలను అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జె. కామేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఆల్తి మారయ్య, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, సిపిఐ నేతలు జగన్నాథం, ఏఐఎస్ఎఫ్ నేతలు గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

విశాలాంధ-శృంగవరపుకోట రూరల్ : ఎస్.కోట మండలం నుండి వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు కనపరచిన ఉద్యోగులను అభినందిస్తూ అవార్డులు ప్రధానం జరిగింది ఇందులో ఎస్ కోట విలేజ్ రెవెన్యూ అధికారి రమణ, గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జ్ శ్రీనివాసరావు గ్రామ రెవెన్యూ సహాయకులు డి గుప్తా, మహిళా పోలీస్ కానిస్టేబుల్ సల్మా పోలీస్ కానిస్టేబుల్ కే దాలి బాబు, ఎస్ కోట తలారి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సత్యనారాయణ, శృంగవరపుకోట ఆర్టీసీ డిపో బస్సు డ్రైవర్ బి ఆర్ నాయుడు, కండక్టర్ జి వి రమణ, ఎస్.కోట పంచాయతీ రెగ్యులర్ స్లీపర్ పొట్నూరు దిలీప్, ఆరోగ్య శాఖ నుండి కొట్టం పీహెచ్సీ ల్యాబ్ టెక్నీషియన్ ఏ తాతారావు వీళ్ళందరూ ఎస్.కోట మండలం నుండి వారి వారి ఉద్యోగాలలో ఉత్తమ సేవలు చేసినందుకుగాను కలెక్టర్ అంబేద్కర్ మరియు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు.

సీనియర్ అసిస్టెంట్ దుర్గారావు కి ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కె దుర్గారావుకి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా కేంద్రంలోని పోలీస్ బ్యారెక్స్ లో శుక్రవారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జీవనరాణి చేతుల మీదగా ప్రతిభ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా దుర్గారావును ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం ఏపీ ఈపీడీసీఎల్ లో గర్భాం కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న విజినిగిరి దాలి నాయుడు సేవలకు గుర్తించి ఆగస్టు 15 నాడు దాలి నాయుడుకి ఏపీ ఈపీడీసీఎల్ ఎస్.ఇ. లక్ష్మణరావు, డి.ఇ. త్రినాథ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యము కార్యాలయ పనిలో నిమగ్నమై, వృత్తే దైవంగా భావిస్తున్న నాయుడు సేవలు అందరికీ ఆదర్శనీయమని వారు తెలిపారు. ఈ సందర్భంగా దాలి నాయుడుని విద్యుత్ శాఖ ఎ. ఇ. దివాకర్, లైన్ మేన్ వెంకట నాయుడు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

డ్రాయింగ్ మాష్టర్ ను సన్మానించి గ్రామ పెద్దలు.

విశాలాంధ్ర-పూసపాటిరేగ: 79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా లంకలపల్లిపాలెంగ్రామ సర్పంచ్ రౌతు వెంకటరత్నం,రౌతు సాయికుమార్ గ్రామ పెద్దలు ఆగ్రామానికి చెందిన పూసపాటిరేగ.జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ,డ్రాయింగ్ మాష్టర్ శ్రీ ఇనపకుర్తి చినసత్యనారాయణ. ను సన్మానించారు. తన వృత్తిలో అనేక రాష్ట్ర జాతియస్థాయిలో బహుమతులు సాధించడమేకాకుండావిద్యార్థులకు కూడా అనేక బంగారు,వెండి పతకాలు సాధించినట్టు తీర్చిదిద్ది,గ్రామానికి మంచిపేరుప్రఖ్యాతలు తీసుకువస్తున్న ఇనపకుర్తిని చినసత్యనారాయణ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లో లంకలపల్లి పాలెం గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గురజాడ సాహిత్య సంపదను,స్మారక భవనాన్ని కాపాడుకోవాలి

మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవకపోవడం బాధాకరం : భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: తెలుగుజాతికి తరగని గొప్ప సాహిత్యాన్ని అందించిన మహోన్నత వ్యక్తి గురజాడ అప్పారావు స్మారక భవనాన్ని, సాహిత్య సంపదను కాపాడు కోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శనివారం గురజాడ గృహంలో గురజాడ కి ఘన నివాళులు అర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మహాకవి గురజాడ రచనలను భద్రం చెయ్యాల్సిన ఆర్కియాలజీ విభాగం,రాష్ట్ర టూరిజం శాఖ,పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నాయని రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గురజాడ గృహాన్ని, గురజాడ సాహిత్యాన్ని కాపాడటంలో పూర్తిగా విఫలమౌతున్నారని, గురజాడ అప్పారావు ఇంటిలో తాగుబోతు హల్‌చల్ చేసి,సాహిత్య సంపాదని,వస్తువులను చిందరవందర చేసిన ఘటన తెలిసి కూడా రాష్ట్ర కోమ్ శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి అనిత, విజయనగరం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు,జిల్లాలోని ఎమ్మెల్యేలు గాని గురజాడ ఇంటిని సందర్శించడానికి కూడా తీరిక లేని పరిస్థితి లో ఉన్నారని భీశెట్టి మండిపడ్డారు, తెలుగు సాహిత్యాన్ని ప్రపంచం నలుమూలలకి పంపి సుసంపన్నం చేసిన గొప్ప వ్యక్తికి మన నేతలు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు,గతంలో కూడా గురజాడ ఇంటిలో దొంగలు చొరబడి విలువైన వస్తువులు దోచుకెళ్లారని, మరలా మరోసారి అదే పరిస్థితి వచ్చిందని, మహాకవి ఇంటి పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని పాదచారులు, చుట్టుపక్కల ఉన్నవారు ఉచ్చల దొడ్డిగా ఉపయోగిస్తున్నా కార్పొరేషన్ అధికారులకు కూడా చలనం లేదని పందులు,కుక్కలు,కూడా అక్కడే నివాసం ఏర్పర్చుకున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గురజాడ అప్పారావు సాహిత్య సంపదకు,గురజాడ స్మారక భవనానికి తగిన రక్షణ కల్పించాలని భీశెట్టి కోరారు.ఈ సమావేశంలో పౌర వేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,సహాయ కార్యదర్శి తుమ్మగంటి రామ్మోహన్ రావు, ఇప్పలవలస గోపి,తాడేపల్లి నాగేశ్వరరావు, అల్లంశెట్టి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం రాష్ట్ర స్థాయి కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

కలెక్టర్ డా. బి.ఆర్. అంబేద్కర్

విశాలాంధ్ర -విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సూచించారు. తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవోవి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా అమరజీవి కృష్ణంరాజు వర్ధంతి

విశాలాంధ్ర -విజయనగరం: అమరజీవి కామ్రేడ్ వి.కృష్ణంరాజు 4వ వర్ధంతిని పట్టణంలోని డిఎన్ఆర్ అమర్‌భవన్‌లో జిల్లా సిపిఐ కార్యదర్శి ఒమ్మి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా కార్మిక లోకానికి ఆయన చేసిన సేవలను ఒమ్మిరమణ వివరించారు. అనునిత్యం కార్మికుల సంక్షేమానికి పాటుపడ్డారని, చివరకు తన ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోలేదని తెలిపారు. ఆయన అకాల మరణం కార్మిక వర్గానికి, సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఎఐటీయుసి జిల్లా అధ్యక్షుడు ఎస్ రంగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఎఐటీయుసి బలోపేతానికి ఆయన చేసిన కృషిఎనలేనిదన్నారు. అన్ని సంఘాల అభి వృద్ధికి నిరంతరం పోరాటం చేసారన్నారు. విజయనగరం మున్సిపాలిటీ కార్మికుల పాలిట దేవునిగా మారాడన్నారు. కార్మికులకు అనునిత్యం అండగా ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో విజయనగరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జలగడుగుల కామేష్, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఆల్తి చిన మారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పరబోతు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తహసీల్దార్ హేమంత్ కుమార్ విలేకర్లతో తెలిపిన వివరాలు మేరకు మరో రెండు రోజులు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపారు. పాడుబడిన శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో/భవనాలలో ఎవరు కూడా ఉండవద్దు అని వర్షం పడే సమయంలో పిడుగులుపడే అవకాశం ఉన్నందున చెట్లు దగ్గర ఎవరు కూడా ఉండవద్దు అని సురక్షిత భవనములలో మాత్రమే ఉండవలెను అని తెలిపారు.అలాగే గొర్రెలు కాపారులు, పశువుల కాపారులు వర్షాలు పడే సమయం లో జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు అందరు ఈ సూచనలు తప్పకుండ పాటించాలి అని, వర్షాలు పడేటప్పుడు ప్రమాదం లో పడకుండా జాగ్రత్తలు పాటించాలి అని తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు.

బొబ్బిలి నియోజకవర్గం ప్రాంతాన్ని పార్వతీపురం మన్యం జిల్లాలో విలీనం చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ ప్రాంతాన్ని పక్కనే ఉన్నటువంటి పార్వతీపురం మన్యం జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ. కాంగ్రెస్. బిజెపి. సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ. ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్. రైతు సంక్షేమసంఘం.ఏఐటీయూసీ. ఆధ్వర్యంలో పట్టణం లో ఓ ప్రైవేట్ స్కూల్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ. బొబ్బిలి నియోజకవర్గ ప్రాంతాన్ని పార్వతీపురం మన్యం జిల్లాలో కలపడం వలన ఆర్థికంగా భౌగోళికంగా ఉపయోగాలు ఉన్నాయని. పార్వతిపురం మన్యం జిల్లా కావడం వలన కేంద్రం నుండి నిధులు ఎక్కువగా వస్తాయని తద్వారా బొబ్బిలి నియోజకవర్గం అభివృద్ధి పరంగా మరింత ముందుకు వెళుతుందని. మొదటి నుంచి పార్వతిపురం రెవెన్యూ డివిజన్ కావడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి వ్యక్తులతో. అధికారులతో పరిచయాలు మరియు బంధుత్వం పరంగా కలిగి ఉన్నాయని. రెవిన్యూ సమస్యలపరంగా. న్యాయవరమైన సమస్యలు వరంగా వేగంగా పనులు జరగాలంటే పక్కనే ఉన్నటువంటి మన్యం జిల్లాకు 20 కిలోమీటర్ల దూరం ఉండటం వలన సమయం వృధా కాకుండా ఉంటుందని తెలిపారు. కావున బొబ్బిలి నియోజకవర్గాన్ని పార్వతీపురం మన్యం జిల్లాలో కలిపే విధంగా స్థానిక శాసనసభ్యులు బేబీ నాయన గారు ప్రత్యేక చొరవ కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ సిపిఐ బొబ్బిలి నియోజకవర్గం కార్యదర్శి ప్రముఖ సీనియర్ న్యాయవాది కందాపు ప్రసాదరావు. బిజెపి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు మరిచర్ల రామారావు. కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మువ్వల శ్రీనివాసరావు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పిల్లా. లక్ష్మణరావు. రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి%శీ% నాయుడు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి.శ్రావణ్ కుమార్. ఏఐవైఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న. ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గొల్లపల్లి తౌడు. కొలుసు వెంకట సత్యనారాయణ. పాలూరు కృష్ణ పాల్గొన్నారు. ..

ఏపిపిఆర్ మినిస్టీరియల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా మురళి, రవి కుమార్

విశాలాంధ్ర -విజయనగరం: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు సంఘము జిల్లా శాఖ అధ్యక్షునిగా సిహెచ్‌మురళిని, ప్రధానకార్యదర్శి పిఎం రవికుమార్‌గా ఎన్నికయ్యారు. శనివారము ఉదయము జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఆర్ వి వి రమేశ్ గౌరవ అధ్యక్షులు బండి శ్రీనివాస్ హాజరు అయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఎస్.సత్తిబాబు విశాఖపట్నం జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు సంఘం అధ్యక్షులు, తూర్పు గోదావరి జిల్లా ఎపిఎన్‌జిఓ జాయింట్ సెక్రటరీ ప్రసాద్ వ్యవహరించారు. అలాగే ఎన్నికలు అధికారిగా విజయనగరం జిల్లా ఎపిఎన్‌జిఓ అధ్యక్షులు టి.శ్రీధర్ బాబు సహాయ ఎన్నికలు అధికారిగా విజయనగరం పట్టణ ఎపిఎన్‌జిఓ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే. గోపాల కృష్ణ సహాయ ఎన్నికలు అధికారిగా వ్యవహరించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా లో గల అన్ని తాలూకా యూనిట్లలో ఓటర్లు పాల్గొని నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సీ.హెచ్ మురళీని అధ్యక్షులుగా, బి వి నాగభూషణ రావుని అసోసియేట్ అధ్యక్షులుగా, టి ప్రవీణ్ కుమార్‌ని ఉప అధ్యక్షులుగా, పి ఎం రవి కుమార్‌ని జనరల్ సెక్రటరీగా, వి రాంబాబుని కోశాధికారిగా, ఎల్ వి ప్రసాద్‌ని జాయింట్ సెక్రటరీగా, కె.రాజ్ కుమార్‌ని ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఏం.నారాయణ రావుని ఆర్గనైసింగ్ సెక్రటరీగా, డి లతాని ఆర్గనైసింగ్ సెక్రటరీగా, డి హెచ్ వి ఆర్ ప్రభాకర్‌ని ఆర్గనైసింగ్ సెక్రటరీగా, బి లక్ష్మణ్ కుమార్‌ని ఆర్గనైసింగ్ సెక్రటరీగా, ఎన్ అర్జున్‌రావుని రాష్ట్ర కౌన్సిలర్‌గా, వి యే వర్మని రాష్ట్ర కౌన్సిలర్‌గా, ఏ రమణ మూర్తిని రాష్ట్ర కౌన్సిలర్‌గా, కె బి శ్రీనివాస రావుని రాష్ట్ర కౌన్సిలర్‌గా, బి వి గోవిందారావుని జె సి సి మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్ష నాయకులు గంటా వెంకట రావు, ఆర్ వి రమణ మూర్తి జిల్లా సెక్రటరీ ఏ సురేష్‌పాల్గొన్నారు.

మానాపురం ఆర్ ఓ బి బ్రిడ్జి పనులు పూర్తి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మానాపురం గ్రామం వద్ద జాతీయ రహదారి 26పై నిర్మించిన ఆర్‌ఓబీ పనులు పూర్తికావడం పట్ల బీజేపీ నాయకుడు సరిది దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ను త్వరితగతంగా పూర్తి అగుటకు కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్‌లకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆర్‌ఓబీ నిర్మాణం పూర్తవడంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందని, ప్రమాదాలు తగ్గుతాయని ఆయన అన్నారు. ఈ రహదారి పూర్తికావడం వల్ల ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా మధ్య ప్రయాణం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌ను సకాలంలో పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు కూడా దుర్గాప్రసాద్ అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర అభివృద్ధికి ఒక పెద్ద ముందడుగు అని, భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ప్రాజెక్టులు రావాలని ఆయన ఆకాంక్షించారు.

విశాలాంధ్ర విజయనగరం
పేజీ : 2
ఆదివారం 17, ఆగస్టు, 2025

వాసవిమాతకు వెండి కాసులు పేరు బహూకరణ

విశాలాంధ్ర - గరివిడి : వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గల వాసవి మాత కు పదివేల రూపాయలు విలువ చేసే వెండి కాసులపేరుని మధుర వాడకు చెందిన రామ్ హర్షిత్ వక్కలగడ్డ అనే భక్త విద్యార్థి బహూకరించారు. తన తండ్రి రామకృష్ణ జ్ఞాపకార్థం అమ్మవారికి వెండి ఆభరణం బహూకరించామని ఆ విధ్యార్థి తెలిపారు. వెండి ఆభరణాన్ని ఆర్యవైశ్య సంఘ నాయకులు వివిఎస్ ఎస్ఎన్ గుప్తా, అమరా సతీష్,ఆలయ అర్చకులుకి హర్షిత్ అందించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్స్ చేపట్టినట్లుగా తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని, పట్టుబడిన మైనర్లుకు, మందుబాబులకు కౌన్సిలింగు నిర్వహిం చాలని అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ దాడులు కూడా నిర్వహిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజా శాంతికి భంగం కలిగిస్తున్న మందుబాబులపై కేసులు నమోదు చేస్తున్నారు. వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలను విధిస్తున్నారని తెలిపారు అదే విధంగా మద్యం సేవించి, వాహనాలు నడిపిన వాహనదారులపై కేసులు నమోదు చేయడం, రహదారి భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై ఈ-చలానాలను విధించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 13,260 కేసులు నమోదు చేసామని,. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగించవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని తెలిపారు.

రూ.28,000/-లు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండలంలో కునాయవలస గ్రామంలో ఎస్టీ కుటుంబానికి చెందిన చిన్నారులు గిన్నివల్లి శ్రీ వల్లి (09), గిన్నివల్లి శైలజా(07) యొక్క తల్లి కీ,,శే,, వరలక్ష్మి 4 సం॥ల క్రితం చనిపోయారు. గత నెల అనగా జూలై 20న తండ్రి కీ,, శే,, శివ అకస్మాత్తుగా మరణించడంతో వారు అనాథులై నిరుపేదైన నాయనమ్మ సంరక్షణలో వుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కునాయవలస , జన్నివలస గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువ నాయకులు అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి తమవంతు సహకారం గా రూ.28,000/-లు అందచేస్తూ భవిష్యత్తులో చిన్నారుల చదువు విషయంలో తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటాం అని అక్కాచెల్లెళ్ళు కు ఆత్మవిశ్వాసం కలిపించి అ కుటుంబానికి టీడీపీ నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కునాయవలస, జన్నివలస రెండు గ్రామాల నాయకులు తో పాటు యువత, కార్యకర్తలు, స్థానిక మహిళలు, ప్రజలు మరియు నాయకులు పాలుగున్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

గ్రామాల్లో భారీ అన్నసమారాధనలు

అలరించిన చిన్నారుల వేషదారణాలు

విశాలాంధ్ర - కొత్తవలస : కొత్తవలస మండలంలోని పలు గ్రామాల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. అప్పన్నపాలెం గ్రామంలోని శ్రీ పార్థ సహిత జగద్గురు శ్రీకృష్ణ భగవాన్ వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త, విశాఖ పార్లమెంటరీ తెలుగు రైతు అధ్యక్షులు తిక్కాన చిన్నదేముడు ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1500మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు నిర్వాహక కమిటీ సభ్యులు బహుమతులందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర దాసరి సంక్షేమ బోర్డ్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, సీనియర్ నాయకులు వల్లూరి జయ ప్రకాశ్ బాబు, తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను,గొంప దుర్గా ఉమేష్, అప్పికొండ శ్రీను, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే చింతలపాలెం పంచాయతీ గొల్లపేట వద్దనున్న శ్రీకృష్ణ ఆలయంలో మురళీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు సంబరంగా జరిపారు. గ్రామ సర్పంచ్ మాకెన సీతారామపాత్రుడు(నవీన్), మాజీ సర్పంచ్ లు పల్లా రామయ్య, పల్లా భీష్మా, గ్రామ పెద్దలు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 4000మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. అలాగే దేవాడ గ్రామంలోని శ్రీ గోపాలకృష్ణ ఆలయంలో కమిటీ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1000మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తప్పెటగుళ్ళు, చిరుతలు, మహిళల కోలాటం, భజనలు, కోయ డాన్సులు, తమడ పెద్ద ఉత్సవం, గరిడీలు, ఉట్టికొట్టడం వంటి కార్యక్రమాలతో భక్తులు సందడి చేశారు. ఆయా గ్రామాల్లో చిన్నారులు వేసిన శ్రీకృష్ణ, గోపికల వేషాదారణాలు అలరించాయి.

ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో అన్నదాతల భారీ ట్రాక్టర్ల ర్యాలీ

విశాలాంధ్ర - బొబ్బిలి : రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి కృతజ్ఞతగా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బుడా చైర్మన్ తెంటు లక్ష్మి నాయుడులు ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టిన భారీ ట్రాక్టర్ల ర్యాలీకి రైతులు నుండి విశేష స్పందన లభించింది. సూపర్ సిక్స్‌లో మాట ఇచ్చిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కూటమి ప్రభుత్వం రైతుల వ్యవసాయ అవసరాల నిమిత్తం వారి ఖాతాలలో ఏడాదికి రూ20 వేల రూపాయలు జమ చేయనుంది. మొదటి విడతగా రూ7 వేల రూపాయలులను రాష్ట్రంలో 47.86 లక్షల రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని బొబ్బిలి నియోజకవర్గంలో మొత్తం 35,054 మంది రైతులకు రూ.24.14 కోట్లను మంజూరు చేసామని, ఎమ్మెల్యే బేబీ నాయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు అల్లాడ భాస్కరరావు చింతల రామకృష్ణ, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

రూరల్ సిఐ బి.లక్ష్మణ్‌రావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న రూరల్, గంట్యాడ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని సూచించారు. రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, మ్యాక్సి విజన్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి యాజమాన్యంతో సంప్రదించి రూరల్, గంట్యాడ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. సిబ్బంది వృత్తిలో పడి వైద్య పరీక్షలు చేయించుకోక పోవడం వలన అనేక ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించక ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున, పోలీసు సిబ్బంది అందరు తరుచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. రూరల్, గంట్యాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న సుమారు 40 మంది పోలీసు సిబ్బందికి మ్యాక్సి విజన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభించిన యాదవ కమిటీ నాయకులు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : విజయ నగరం కొత్తపేట నీళ్ల ట్యాంకు వద్ద గోకుల్ పార్క్ లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గదులు వెంకట్రావు హాజరయ్యారు. కమిటీ సభ్యులతో కలిసి శ్రీకృష్ణుడు విగ్రహానికి పూజా కార్యక్రమాలను చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సృష్టి అంతటికీ ఏకైక దేవాది దేవుడు శ్రీ కృష్ణుడు అని అన్నారు. శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పిన భగవద్గీత జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరణ జ్ఞానంగా చేయాలన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో కొయ్యాన శేఖర్, కొయ్యాన జగదీష్, పడగల శ్రీను, నక్కన హరి, నక్కాన కృష్ణ, బొట్ట అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓంశాంతి ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - గరివిడి : ఓంశాంతి ఆశ్రమంలో లతక్క ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు, యశోదమ్మల వేషధారణలో పాల్గొని సందడి చేశారు. చిన్నపిల్లల అద్భుతమైన వేషాలు, నృత్యాలు, పాటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఆశ్రమం ప్రాంగణం పూలమాలలు, చిన్నారులతో సందడి నెలకొంది. భక్తులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణునికి భక్తి గీతాలు ఆలపించారు. చిన్నారుల క్రీడలు, కృష్ణ లీలలను ప్రతిబింబించే కార్యక్రమాలు అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ వేడుకల్లో ఆశ్రమ సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరై శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు. లతక్క మాట్లాడుతూ చిన్నపిల్లలకు మన సాంప్రదాయ సంస్కృతి పరిచయం చేయడమే ఈ వేడుకల ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.

శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలములో చినబంటుపల్లిలో శుక్రవారం నాడు పల్లి ఉమామహేశ్వరరావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మించడం జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి సన్ని ధానం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించరు. ఉమామహేశ్వరరావు దంపతులు ఉదయం హోమం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం అన్న సమారాధనకు సుమారుగా 4000 మంది భక్తుల హాజరయ్యారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అరుదు అని భక్తులు కొనియాడి దంపతులను ఆశీర్వదించారు. ఈ సన్నిధాన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

శివరామరాజుపేటలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండలం శివరామరాజుపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా సర్పంచ్ జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జండా ఆవిష్కరణ జగదీష్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ భావితరాలకు భవిష్యత్తు నేటి బాలలని అభిప్రాయపడి దేశ పౌరు లందరూ సోదరీ సోదర భావంతో ముందుకు వెళ్లాలని ఆశించారు. అనంతరం గ్రామంలో మహాత్మా గాంధీ అంబే ద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో బిజెపి నాయకులు రామకోటి సిపిఎం ముత్యాలు, ప్రజలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ చిన్నశీను నివాసంలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ధర్మపురి వద్ద ఉన్న సిరి సహస్ర నిలయంలో శనివారం ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను), ఆయన సతీమణి మజ్జి పుష్పాంజలి, తన అల్లుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)తో కలిసి శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేసారు.

నారాయణ పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజుల రేగ పరిధిలోగల నారాయణ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు సత్యభామ, గోపికలు వేషదారణలు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లాడుతూ పండగలు మన సంస్కృతి సంప్రదాయలకు ప్రతిబింబాలని, కనుక విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి పండగల విశిష్టతలు, గొప్ప తనాన్ని తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతా యన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రదీప్‌రాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - డెంకాడ : డెంకాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు ప్రదీప్ రాజు 63వ జన్మదిన వేడుకలను విజయనగరం లోని బాబా మెట్ట ఏటీకే వెలుగు అనాథ వృద్ధాశ్రమంలో మాజీ జడ్పిటిసి పతివాడ అప్పల నారాయణ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వారికి భోజనం పెట్టారు ఈ కార్యక్రమంలో డెంకాడ తెలుగు యువత నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మద్దతును అందించాలి : ప్రొఫెసర్ నరసింహమూర్తి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సమాజం మద్దతు ఇచ్చినప్పుడే విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి చేరుకుంటారని సీనియర్ ప్రొఫెసర్ పేరూరి వెంకట నరసింహ మూర్తి అన్నారు. శుక్రవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి.స్వాతితో కలిసి ఆయన ఆర్య వైశ్య సంఘం, శ్రీ వాసవి ఆర్య వైశ్య సంక్షేమ సంఘం తరపున ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కోర్సులో విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు నరసింహ మూర్తి, స్వాతి ఇద్దరూ టైలరింగ్ కోర్సు సర్టిఫికెట్లను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, జేఈఈ మెయిన్స్, సీఏ, నీట్ తదితర ఇతర పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలనుఅందించినందుకు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు రవ్వా శ్రీనివాస్ టీమ్ సభ్యులను ప్రశంసించారు. బ్యాంకింగ్ సర్వీస్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి కష్టపడి పనిచేసే యువతకు బ్యాంకింగ్ రంగం గొప్ప అవకాశాలను అందిస్తోందని స్వాతి అన్నారు. ఈ సందర్భంగా రవ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ, 1934 నుండి అసోసియేషన్ ఎటువంటి విరామం లేకుండా సేవా కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. విజయనగరం, ఇతర ప్రాంతాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడంలో దాత లందరూ తమ మద్దతును అందించాలని ఆయన చెప్పారు. ఆర్య వైశ్య సంఘం కోశాధికారి ఆరిశెట్టి వేణుగోపాల్, ప్రాజెక్ట్ చైర్మన్ బి.ఎం.ఎం. కృష్ణారావు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు వొబ్బిలిశెట్టి వెంకట సత్యనారాయణ, కార్యదర్శి పి.రామారావు, కోశాధికారి వి.ఉపేంద్రరావు, ప్రాజెక్ట్ చైర్మన్ కొల్లా వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి

ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో ఎమ్మెల్యే కళావెంకటరావు సమీక్ష

విశాలాంధ్ర - చీపురుపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు పనులకు సంబంధించి విత్ హెల్డ్ లో ఉన్న నిధులు తక్షణమే చెల్లించే విధముగా కార్యాచరణ రూపొందించాలని చీపురుపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెండింగ్ ఉన్న బిల్లులు చెల్లింపు పై చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాలకు చెందిన ఉపాధి హామీ పథకం అధికారులతో చీపురుపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ప్రత్యేక అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2014-19లో విత్ హెల్డ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కళా వెంకటరావు అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఐదు వందల వర్కులు గాను రూ.91 లక్షలు వరకు చెల్లించడం జరుగుతుందని అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. నియోజక వర్గంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు.. పల్లెలు గ్రామీణ ప్రాంతాలు దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలని ఆయన అన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మురికి కాలువ నిర్మాణాలు అంగన్వాడి బావ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి శరవేగంగా చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రౌతు కామనాయుడు దన్నాన రామచంద్రుడు వెన్నె సన్యాసినాయుడు సన్యాసి నాయుడు పైలా బలరాం గవిడి నాగరాజు ఎంపీడీఓలు, ఏపీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు మరియు నాలుగు మండలాల ఎన్డీయే కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ కల్లుగీత వృత్తిదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - గంట్యాడ : మండల తాసిల్దారు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కల్లుగీత వృత్తిదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న గారి నూట 16వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం అయినది నేటి కూటమి ప్రభుత్వం ఈనాటికీ గుర్తించి అధికారికంగా గౌతు లచ్చన్న గారి జయంతిని ప్రతి సంవత్సరం జరుపుకోవాలని నిర్ణయించి నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు అని జిల్లా అధ్యక్షులు కొల్లి అప్పారావు గజపతినగరం నియోజకవర్గం నాయకులు కొలుసు కోటారావు అన్నారు గౌతు లచ్చన్న గారి పటానికి అధ్యక్షులు కొల్లి అప్పారావు పూలమాలవేసి నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు పురం అప్పారావు హాజరయ్యి గౌతు లచ్చన్న గారి సేవలు గీత కార్మికులకు ఎంతో అవసరమని వారి ఆశయ బాటలో నేటి గీత కార్మికులందరూ నడవాలని అలాగునే శ్రీకాకుళం జిల్లాలో బారువా గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి క్విట్ ఇండియా పోరాటాలతో సహా అనేక పోరాటాలలో పాల్గొన్నందున సర్దార్ అనే బిరుదు నాటి ప్రభుత్వం నాటి ప్రభుత్వం ఇవ్వడమే కాకుండా ఈరోజు నుంచి ప్రభుత్వమే అధికారికంగా జయంతి ఉత్సవాలు జరపాలని అలాగనే యాతా కార్పోరేషన్ చైర్మన్ ను డైరెక్టర్లను తక్షణమే నియమించాలని కల్లుగీత సహకార సంఘాలకు ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిపించాలని చెప్పారు భవిష్యత్తులో కళ్ళు గీత కార్మికులకు సట్టా సభలలో 35% కేటాయించాలని అన్నారు ఇందులో పాల్గొన్నవారు కొలుసు కస్తూరి లక్ష్మీ రామలక్ష్మి ప్రజానాట్యమండలి నాయకులు కాళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా డాన్స్ పోటీలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ మరియు అంజనీ పుత్ర చిరంజీవి బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా రెండోరోజైనా శనివారం ఉదయం మెగా డాన్స్ పోటీలను జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు) కనపాక, రితిక్ డాన్స్ స్టూడియోలో నిర్వహించారు. ఈ మెగా డాన్స్ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైన ప్రముఖ సంఘసేవకులు, యువ వ్యాపార వేత్త, గోవింద్ బ్యాగ్స్ అధినేత కోరాడ గోవింద్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకోవడములో మెగాస్టార్ చిరంజీవికే దక్కిందని, దీనికి నిదర్శనం ప్రపంచ వ్యాప్తంగా సేవాకార్యక్రమాలు జరగడమే నిదర్శనమని, జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఈ డాన్స్ పోటీలు విద్యార్థినీ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి దోహద పడతాయని అన్నారు. ఈ మెగాడాన్స్ పోటీలకు జడ్జి గా ప్రముఖ డాన్సర్ రితిక్ డాన్స్ మాస్టర్ వ్యవహరించిన పోటీల్లో సుమారు ముప్పై మంది పాల్గున్నారని, గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిధైన గోవింద్ బ్యాగ్స్ అధినేత కోరాడ గోవింద్ బాహూకరించిన స్కూల్ బ్యాగ్స్ ను జిల్లా చిరంజీవి యువత ప్రతినిధులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లాలిశెట్టి రవితేజ, యువనాయకుడు లోపింటి కళ్యాణ్ బాహూకరించారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : గురజాడ కళాభారతి ఆడిటోరియంలో శనివారం ప్రబోధా సేవా సమితి..ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు హాజరయ్యారు. సమితి అధ్యక్షుడు వి.శంకరరావుతో కలిసి శ్రీకృష్ణుడు ప్రతిమకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సృష్టి అంతటికీ ఏకైక దేవాది దేవుడు శ్రీ కృష్ణుడు అని అన్నారు. శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పిన భగవద్గీత జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరణ జ్ఞానంగా చేయాలన్నారు. సమితి అధ్యక్షుడు వి.శంకరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ ఉత్సవాలను ఘనంగా ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 20వ తేదీ బుధవారం స్వామి వారి ప్రతిమతో మధ్యాహ్నం రెండు గంటల నుంచి విజయనగరం పుర వీధుల్లో ఊరేగింపు ఉంటుందన్నారు.. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వారికి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించారు.. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిసిఆర్ కేసలి అప్పారావు, ఉత్తరాంధ్ర బీసీ నాయకులు ముద్దాడ మధు, గదుల సత్యాలత, సమితి ప్రతినిధులు నాయుడు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి వెండర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - డెంకాడ : మండలం వెలుగు కార్యాలయంలో శనివారం నెల్లిమర్ల నియోజవర్గ వర్గస్థాయి వండర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన అభివృద్ధి తదితర వివరాలను వివరించారు లబ్ధిదారులు ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమం వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు ఇంకా గ్రామాల్లో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.భవాని ఎంపీపీ బంపల్లి వాసుదేవరావు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు మండల పార్టీ అధ్యక్షుడు పల్లె భాస్కరరావు తెలుగుదేశం నాయకులు పాణిరాజు సంబంధిత అధికారులు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓటరు అక్షరాస్యత వేదిక వార్షికోత్సవం

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్ : ఎస్.కోట ఓటరు అక్షరాస్యత వేదిక యొక్క ద్వితీయ వార్షికోత్సవ మహాసభ ఎస్.కోటలోని శాఖ గ్రంథాలయంలో ఘనంగా జరిగింది. ఈ సభలో వేదిక వ్యవస్థాపకులు డి.సూర్యారావు మాట్లాడుతూ, ఓటర్లకు వారి హక్కులు, విధులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించడమే వేదిక లక్ష్యం అని తెలిపారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి నాయకుల సేవలను స్మరించుకుంటూ, ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ఓటర్ అవగాహన ముఖ్యమని స్పష్టం చేశారు. సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ ఆర్.త్రినాధరావు, ప్రభుత్వ పనితీరు మన ఓటు ద్వారా నిర్ణయించబడుతుంది అని ప్రసంగించగా, డాక్టర్ పి. వరలక్ష్మి ఓటర్లు ప్రభుత్వాలను ప్రశ్నించే మనస్థితి కలిగి ఉండాలని అభిప్రాయపడ్డారు. జియో రామకృష్ణ దేశంలో ఇటువంటి వేదికల అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా వైద్యులు త్రినాధరావు కు పి.వరలక్ష్మి సత్కారం చేశారు. ఈ సందర్భంగా, వేదిక నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలు బహుకరించబడ్డాయి. గ్రంథాలయ అధికారి డి. శ్రీధర్, లెక్చరర్ మోహనరావు, బాపూజీ సంఘం నుండి చిన్ని కృష్ణ, వేదిక ప్రతినిధులు మరియు అనేక మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రహదారి అద్వాన్నంపై స్పందించిన టీడీపీ యువనేత

విశాలాంధ్ర-జామి: ఎంతోమందికి ప్రాణ సంకటంగా మారిన భీమసింగి వంతెనపై గోతులను అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పలువురు కష్టాలను స్వయంగా చూసిన భీమసింగి గ్రామానికి చెందిన గజపతినగరం నియోజకవర్గ తెలుగుయువత నాయకుడు దనియాల చరణ్ స్పందించి తన దాతృత్వాన్ని చూపించారు. నిత్య ప్రజా సేవకుడు, టీడీపీ మండల ప్రధానకార్యదర్శి దనియాల పైడిరాజు సేవా గుణాన్ని పుణుకుపుచ్చుకున్న చరణ్ శనివారం ఓ జెసిబి, లారీతో తారు లోడును తీసుకువచ్చి వంతెనపై ప్రమాదకరంగా ఉన్న గోతులను పూడ్చి వేసారు. చరణ్ స్వయంగా పనులను పర్యవేక్షించారు. చరణ్ చేసిన పనికి అదే దారిలో వెళుతున్న పలువురు వాహనదారులు అభినందనలు తెలిపారు. గతంలోకూడా అనేక సేవాకార్యక్రమాలను చరణ్ నిర్వహించారు.

శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ప్రగడ

విశాలాంధ్ర-అచ్యుతాపురం: మండలంలో వలు గ్రామాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అచ్యుతాపురం , మోసయ్యపేట గ్రామాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో టీడీపి యువ నాయకులు ప్రగడ రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవిపురం లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని దేవీపురంలో శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠములో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురుమాత అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయ 9 గంటల నుండి శ్రీ కృష్ణ భగవానునికి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, ధూప, దీప నైవేద్యాల సమర్పణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం భగవద్గీతా పారాయణ, అమృత కన్యా గురుకుల విద్యార్థినుల నృత్య నాటికలు, గానామృతాలు భజనలతో సేవించి తమ కృష్ణ భక్తిని చాటి సందర్శకుల ను ఆకట్టుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్, ట్రస్ట్ కార్యదర్శి కందర్ప రమ, ట్రస్ట్ సభ్యులు పర్యవేక్షణలో నిర్వహించారు.

గ్రామాల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-వంగర: గ్రామగ్రామాన కృష్ణామి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు గ్రామాల్లో శ్రీకృష్ణ వేష దారణీ లో పిల్లలు అందర్నీ ఆకట్టుకునే విధంగా వ్యవహరిస్తూ వేడుకలు ఎంతో ఆనందం గా చేశారు. మహాభారతయుద్ధంలో పాండవ పక్షపాతిగా నిలిచి శతసోదరులైన కౌంవులను, వారి సైన్యాన్ని సంహరింపజేయడం ద్వారా లోక కల్యాణానికి బాటలు వేసిన శ్రీకృష్ణుని దర్శిస్తే మన పాపాలు సైతం సంహరించబడుతాయి. శ్రీ కృష్ణాష్టమి వేళ కృష్ణ దేవాలయాలను గానీ, గౌడీయ మఠాలను గానీ దర్శిస్తే చాలా శుభప్రదమని వేదపండితులు తెలియజేస్తున్నారు.

భావితరాలకు స్ఫూర్తి గౌతు లచ్చన్న

రెవెన్యూ అధికారి సత్యన్నారాయణ రావు

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: స్వాతంత్ర్య సమర యోధులు సర్దార్ గౌతు లచ్చన్న భావితరాలకు స్ఫూర్తి అని జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నా రాయణ రావు అన్నారు. శనివారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జన్మదిన వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్రి బాబు, జిల్లా వెనుకబడిన తరగతు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి కె. శ్రీదేవి, సహాయ వెనుక బడిన తరగతు సంక్షేమ అధికారి వి.గోపి సాధిరావు, వసతి గృహ సంకేము అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి అర్వో వై. సత్యన్నారాయణ రావు మాట్లాడుతూ నేటి తరానికి సర్దార్ గౌతు లచ్చన్న లాంటి మహనీయుల జీవిత చరిత్రలు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా రాజీ పడకుండా జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడి అందరికీ మార్గదర్శకులుగా నిలిచారని చెప్పారు. 1978లోనే చట్టసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారని, పిఏసి చైర్మన్‌గా, మంత్రిగా, ప్రజా నాయకుడిగా విశేష సేవలను అందించారని అయన తెలిపారు మళ్ల సురేంద్ర బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్చనలో గాంధీ గారి వెంట ఉండి ఉప్పు సత్య గ్రహం, క్విట్ ఇండియా ఉద్య మాలలో పాల్గొన్నారని. రెండు పర్యాయములు జైలుకి వెళ్లారని, స్వాతంత్ర%శీ% అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసము నిర్విరాము కృషి చేసారని, అలాంటి వారి జీవితం రాబోయే తరాల వారికి కి ఆదర్శము అని చెప్పారు.

కూటమి నాయకులకు పాలాభిషేకం చేసిన టిడిపి సీనియర్ నాయకురాలు పెదపాటి కళ్యాణి

విశాలాంధ్ర-కశింకోట: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించిన సందర్భంగా అనకాపల్లి జిల్లా కసింకోట బస్ స్టేషన్ లో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్, కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రెటరీ, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు పెదపాటి కళ్యాణి ఆధ్వర్యంలో సుమారు వందమంది మహిళల, కూటమి నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెదపాటి కళ్యాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా గ్రామీణ పేద మధ్యతరగతి మహిళలతో పాటు ఉద్యోగస్తులు కూడా బస్సు సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని ఎక్కడైనా మహిళలు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు. ఎన్నికల్లోని కూటమి ప్రభుత్వం జిల్లాలోని ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని చెప్పారని, స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించే సమయానికి రాష్ట్రంలోని ఎక్కడికైనా మహిళలు వెళ్లే విధంగా పథకాన్ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెంటకోట సుబ్బలక్ష్మి రాము, తాకసి కృష్ణ, వేగి సాయి,వేగి వెంకట్రావు, బిజెపి నాయకుడు రాజారావు, కె ఈశ్వరమ్మ, బాబర్, నాగరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

గురజాడ గ్రంధాలయం లో పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: పట్టణం లోని గురజాడ కేంద్ర గ్రంధాలయం లో శనివారం జయంతి స్మారక గ్రంధాలయ సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సభలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డా.పి.వి.ఎల్.సుబ్బారావు రచించిన ఆవేదనే నివేదన (పంచపదులు) పుస్తకాన్ని సభాధ్యక్షులు, విజయనగరం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రొంగలి పోతన్న ఆవిష్కరించారు. అనంతరం పుస్తక రచయిత సుబ్బారావు ను సేవాసంస్థ సన్మానించింది. అధ్యక్షుడు పోతన్న మాట్లాడుతూ సాహితీ రంగాన సుబ్బారావు చేస్తున్న క్రుషి ప్రశంసించారు. కవి, విమర్శకులు మానాపురం రాజా చంద్రశేఖర్, కవయిత్రి మానాప్రగడసాహితీ, పెద్దాడసాయి సూర్యసుబ్బలక్ష్మి(చెన్నై) సమీక్షలు చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జి వి.శ్రీనివాస్, కార్యదర్శి షేక్ గౌస్ భాషా తదితరులు పాల్గొన్నారు.